# నాకూ ఒక మనసుంది

ఇమంది రామారావు




పెళ్ళికూతురులా ఒక్కొక్కరూ ముస్తాబయ్యారు. అందరూ నవ్వుతున్నట్టు కనిపించడానికి తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు కావాలని కళ్ళూ చ కాళ్ళూ తిప్పుతూ, విరక్త్యవైఖరిని ప్రదర్శిస్తున్నారు. అందరూ నాకేసి మింగేసేలా చూస్తున్నారు. అసలు 'సెట్'లో ఉండవలసిన వాళ్ళు అయిదుగురు. పదిమందిని తీసుకొచ్చాడు జూనియర్ఆర్టిస్ట్స్ సప్లయర్ వెంగయ్య. ఆ యి దు గు ర్నీ వేలు పెట్టి చూపించాను. తతిమా వాళ్ళని వెళ్ళిపోమని చెప్పేను సప్లయర్‌తో.

సారధీ స్టూడియోస్‌లో 'పెళ్ళిచూపులు' సీన్ షూట్ చేస్తున్నాం. పెళ్ళికూతుర్ని చూడ్డానికి పె ళ్ళి కొ డు కు వస్తాడు. పెళ్ళికూతురు బాగా రిచ్ – త ం డ్రి కో టీ శ్వ రు డు. కట్నానికి ఆ శ ప డి పెళ్ళికొడుకు తండ్రి, ఇష్టంలేని కొడుకుని బలవంతంగా తీసుకువచ్చాడు. పెళ్ళికూతురు ఫ్రెండ్స్‌తో వచ్చి పెళ్ళికొడుకు అలవాట్లు, అ భి రు చు లూ కనుక్కుంటుంది. పెళ్ళికొడుకు సిగ్గుపడతాడు. పెళ్ళికూతురు ఫ్రెండ్సంతా వేళాకోళం చేస్తారు. ఇదీ సీను. అందరూ హీరోయిన్‌తో బాటు కొలీగ్స్‌లాగా వుండాలి. లైటింగ్ సెటప్ జరుగుతుంది. డైరెక్టరుగారు సీరియస్‌గా ప్రొడ్యూసర్‌తో బిజినెస్ వ్య వ హా రా లు మాట్లాడుతున్నారు. ప్రొడక్షన్ మానేజరు నన్ను బయటికి పిలిచాడు.

"మీకు గుర్తున్నానా ?" అంది అపరిచితమయిన ఆమె-అయిదు నిముషాలు క్రితం

'ఆమె'ని సెలెక్ట్ చేయని వర్గంలో చూశాను. గొంతు విప్పడో విన్నట్లుంది. ఒక ప్రక్క షూటింగు టెన్షన్ – మరో ప్రక్క టైము ఫేక్టర్–ఆమె చాలా దీనంగా చూస్తోంది. మాట్లాడ్డానికి ప్రయత్నించి ఫెయిలయి పోతుంది. ప్రయత్నంమీద "మీరు రఘురావ్‌గారు కదూ?" అడిగింది. అవునన్నట్లు తలూపేను గతంలోకి చూస్తూ.

"మీరు 'కాకినాడ'లో వుండేవారుకదూ?" రెండో ప్రశ్న కొంత చనువుగా వేసింది. యాంత్రికంగా తలూపేను. ఆమె నవ్వింది. బుగ్గమీద సొట్ట పడింది. క్షణం క్రిందట లేని అనూహ్యమయిన 'కాంతి' ఆమె మొహంలో చోటు చేసుకుంది. "కృష్ణవేణి" స్వగతంగా అనుకున్నాను. "చూశారా! ఎంత తొందరగా మరచిపోయారో" గలగలానవ్వింది. ఆ 'నవ్వు' నన్ను గతపు తెరల్లోకి తీసుకు పోయింది.

* * *

"కృష్ణా!" నా పిలుపు కృష్ణవేణి తప్ప మరొకరు వినలేదు. అంత నిర్మానుష్యంగా వుంది కాకినాడ సముద్రతీరం. అలలు లేవు. దుడుకుతనం అంతకంటే లేదు. మమ్మల్ని ప్రకృతి కూడా డిస్టర్బ్ చేయకుండా సహకరించింది. కృష్ణవేణి అందంగా నవ్వింది. ఆమె బుగ్గమీద విరిగిన సొట్ట– పెదవుల్ని పులుముకున్న వెలుగులు. ఎంతసేపు చూసినా మరింత చూడాలనిపించేలా పిచ్చెక్కిస్తున్నాయి.

"రఘూ! నాకెందుకో భయంగా వుంది" అంది సుతారంగా గుండెల్ని మీటుతూ. చక్కిలిగింతలు ఫీలయ్యాను. అలా నేను కిలకిల నవ్వుతుంటే చూడాలని సరదాపడుతుంది.

"ఎందుకూ భయం" నవ్వుతూనే అడిగాను.

"పరీక్షలయిపోయాయి. వైజాగ్ వెళ్లిపోతావు. ఉద్యోగంలో జాయినయి పోతావు. ఆ తరువాత పెళ్ళి. ఆ తరువాత పిల్లలు. ఆ తరువాత యింకేవుంది. వయసయిపోతుంది. 'కృష్ణ' కృష్ణానదిలో కలిసిపోవలసిందే– అంతే కదూ?" బాధని వ్యక్తపరచకుండా, సున్నితంగా, సూటిగా అడిగింది.


"లేదు కృష్ణా! నిన్ను ప్రేమించాను. నిన్ను పెళ్ళి చేసుకుంటాను, నీ గురించి అమ్మకి చెప్పేను. అమ్మ నాన్నకి చెబుతుంది. మీ యింట్లో మీ అత్తమ్మ ఓ.కే అయితే మనం పెళ్లి కళ్లమూసుకుని చేసుకోవచ్చు" అన్నాను.

"అత్తమ్మకేం అభ్యంతరం వుంటుంది. కాదంటే, గొప్పవాళ్లు మౌనం చేస్తారే– కట్నాలూ, కానుకలూ మనం యివ్వలేమే అంటోంది."

"అంతేకదా. నథింగ్ డూయింగ్, కృష్ణా! నన్ను అనుమానిస్తున్నావా? నా జీవితంలో మొట్టమొదటిసారిగా నిన్నే ప్రేమించాను. నీ ఆలోచనతోనే బ్రతికాను. అసలు నువ్వంటూ లేకపోతే నా చదువు సాగేదికాదు. నువు నా దేవతవి. నిన్ను... నిన్నెలా దూరం చేసుకుంటాను చెప్పు!" గుండెకేసి హత్తుకున్నాను. 'లత'లా అల్లుకుపోయింది కృష్ణవేణి.

ఆపాదమస్తకం కంపించుకు పోయాను. ఆమె మొహం మరోక్షణం చూడాలనిపించలేదు. సెట్‌లోకి నడిచాను. "ఆగండి!" అంది గద్దింపుగా. కృష్ణలో ఏ మాత్రం పొగరు తగ్గలేదు. కాళ్ళు బ్రేకులు పడ్డాయి. ఎందుకన్నట్టుగా చూశాను. "ఏం? నన్ను రిజెక్ట్ చేశారు? అందంగా లేననా?" అంది సూటిగా నా కళ్లల్లోకి చూస్తూ. గతం గుండెల్లో కెళుక్కుమంది. ఎన్నిరోజులు ఆమె అందాన్ని పొగిడేనని? ఎన్ని కవితలు ఆమె అందం మీద రాశానని? ఎన్ని సంవత్సరాలు నా డైరీల నిండా ఆమె అంగసౌష్టవం వర్ణన చోటు చేసుకుందని? అన్నీ మరిచిపోయి, నువు అందంగా లేవు, అందుకే తిరస్కరించడం జరిగింది అని గుడ్డిగా ఎలా చెప్పను? అలాగని సెలెక్ట్ చేసుకోనూలేను. ఆమె పూర్తిగా మారిపోయింది. 'కృష్ణవేణి' పేరు మాత్రం మిగులుంది ఇప్పటిలా – బుగ్గమీద సొట్ట వెక్కిరింతగా వుంది. యిప్పటికి అంతకు మించి, ఆమెలో ఏ అందాన్ని చూడను? షూటింగ్‌కి లేటవుతుంది. అనవసరంగా పదిమందిలో నవ్వుల పాలవడం నా కిష్టంలేదు. నాతో" మాట్లాడాలనుకుంటే లంచ్ అవర్ వరకూ ఆగండి!" అంటూ ఆమె సమాధానం కోసం ఎదురు చూడకుండా సెట్‌లోకి నడిచాను.

"ఏమిటి రఘూ ఆలస్యం?" డైరెక్టర్ గారు అర్థం కానట్టు చూశారు. సమాధానంగా ఓ చిన్న వెర్రినవ్వు విసిరాను. 'రెడీ' అంటూ ఆయన లేచారు. నటీనటులంతా వచ్చేశారు. లైట్లు గుప్పు మన్నాయి. 'షేక్' సెట్ అంతా నిశ్శబ్దంగా వుంది. హీరోయిన్‌గారు, ఆమె ఫ్రెండ్స్ వచ్చారు. హీరోని పలకరించింది. వేళాకోళంగా మాట్లాడింది. ఆమె స్నేహితురాళ్ళంతా గలగలా నవ్వుతున్నారు. ఎందుకో అందరూ నన్ను, కృష్ణను చూసి నవ్వుతున్నట్లనిపించింది. 'కృష్ణ' నా జీవితంలో మాసిపోని గాయం. చెరిగిపోని మచ్చ – మరిచిపోదామనుకున్నా నీడలా వెంటాడే 'సజీవ ప్రేతం' ఒళ్ళంతా అగ్నిశిఖలు బద్దలయ్యి ప్రవహిం





నూతన యవ్వనం పొందండి. సంతానవంతులు కండి! చర్మ వ్యాధులనుండి విముక్తులు కండి హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారము భీమవరం పణ్ముఖలాడ్జి నందు ఉ. 9 నుండి సా. 6-30 వరకు క్యాంపు కలదు.

**డా॥ డి. మార్కండేయులు**

ఆయుర్వేద భిషక్,

సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు,

పార్కు రోడ్డు, గుడివాడ 521301,

ఫోన్స్: 522 & 540



వివాహాది శుభ కార్యములకు.

విందు భోజనములకు,

ప్రతి నిత్యము మీ ఇంటి వాడుకకు.

**నమ్మకమైన**

**పాత బియ్యం**

పరి శుభ్రముగా బాగు చేయబడినవి.

**శ్రీ విజయ రైస్ కంపెనీ**

గవర్నరుపేట - విజయవాడ-2

ఫోను చేసిన వెంటనే హోమ్ డెలివరీ చేయబడును


ఫోన్: 73704

పలావ్, బిరియానికి పనికివచ్చు

సువాసన గల భానుమతి

బియ్యం కూడా లభించును.





**గొప్ప అవకాశము**

30 రోజులు ఉచిత ప్రదర్శనము

జినీవా 2 బాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ రు. 130/-

మాత్రము సేల్సుటాక్సు, పోస్టేజి, ప్యాకింగుతోసహా. లైసెన్సు అవసరములేదు. భారతదేశములో ఏ గ్రామము లేక పట్టణమునకుగాని, వి. పి. పి. ద్వారా పంపబడును.

రెండు సంవత్సరములు గ్యారంటి.

నేడే మీ ఆర్డర్లు పంపండి.

**DEEPAK ENTERPRISES (WAP)**

86, Gobind Nagar, Ambala Cant 133001



**బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!**

**స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి**

**లోధ్ర**

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానికను వాడిన స్త్రీలు ఎందరో

ఉచిత వైద్య సలహాకు

ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు

ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు, ____________________

విలాసము ____________________

____________ PIN ________




**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్** రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్


# నాకూ ఒక మనసుంది

చాయ్. ఆమె స్నేహితురాళ్ళు నవ్వుతున్నారు సహించలేక పోయాను. "కట్" అన్నాను. హాలంతా నిశ్శబ్దం – మరు క్షణంలో అంతా నా మొహంలోకి తెల్లబోయి చూస్తున్నారు.

"ఏం రఘూ! ఎందుకు 'కట్' చేశావు. కంటిన్యూటీ జంపా? రాంగ్ లుక్కా? వాట్ డు యూ మీన్!" డైరెక్టరుగారు నా మొహంలోకి పరీక్షగా చూశారు. సమాధానం నా దగ్గరుంటేగా చెప్పడానికి.

"సారీ సార్!" అంటూ తల దించుకున్నాను. అందరూ తప్పచేసినట్టు చూశారు.

"మళ్ళీ టేక్ చేద్దామా, యిది సరిపోతుందా?" డైరెక్టరుగారు అనుమానంగా అడిగారు ఆయనకి నామీద వున్న గౌరవం అలాంటిది నేను ఊరకే ఏ నిర్ణయం తీసుకోనని, నా మాట నమ్మకాదని ఆయన విశ్వాసం. పది సంవత్సరాలుగా ఆయన దగ్గర అంచెలంచెలుగా ప్రమోషనుతో ఈనాడు కోడైరెక్టర్ హోదాలో వున్నాను. "లేద్సార్... టేక్ చేద్దాం!" అన్నాను. తలనెప్పిగా వుంది. కళ్ళు మండుతున్నాయ్ శరీరంలో మంట, ఎందుకో నిలువునా దహించుకు పోతున్నట్లనిపించింది. 'టేక్' చేశారు. డైరెక్టరుగారు 'కట్' చెప్పేంత వరకూ ప్రయత్నం మీద కళ్ళు మూసుకున్నాను. "ఎలా వచ్చింది?" అనడిగారు నన్ను. తలూపేను. ఆయన నా మూడ్ అర్థం చేసుకొని నవ్వుకున్నారు.

లంచ్ బ్రేక్ –

మేకప్ రూమ్‌లో కూర్చున్నాను. "మే ఐ కమిన్" అంటూ వినిపించింది పరిచయమైన గొంతు ఆమె కృష్ణవేణి, నాకోసం ఎదురు చూస్తుంది రమ్మన్నాను. వచ్చింది. "ఏమిటి అదోలా వున్నారు – జ్వరం వచ్చిందా?" అలవాటుగా నుదురు మీద చెయ్యి వేసింది. చల్లగా తగిలింది ఆమె స్పర్శ. ఆమె స్పర్శలో ఏదో దివ్యానుభూతి వుంది, ఏవో లోకాలకు తీసుకువెళుతుంది. "మీరు మాట్లాడాలనుకున్న విషయం చెప్పండి!" అన్నాను సీరియస్‌గా. కృష్ణవేణి నవ్వింది.

"ఎందుకు... ఎందుకూ అలా పిచ్చిదాన్లా నవ్వుతావ్!" అన్నాను మరింత కోపంగా.

"పిచ్చిదాన్ని గనుకనే నవ్వుతున్నాను. పిచ్చి రఘూ! నువు మారలేదు. అదే కోపం.

## "బ్రతుకు"

అణుబాంబు
ప్రేలడమే...దాని
అసలైన బ్రతుకైతే...
మనమంతా
బ్రతుకు లేని వాళ్ళమే.

— వీరపల్లె వీణావాణి

అక్కడే...ముక్కు చివరే వుంది !" అంటూ మన్నితంగా పట్టుకుంది ముక్కు. విదిలించాను.

"రఘూ ! నువు నేను పనికి రావన్నావు. ఫలితంగా నాకు రావలసిన యాభయ్ రూపాయలూ పోయాయి. అదీ నువు పుణ్యం కట్టుకుంది. ఈ యాభయ్ రూపాయలు గురించి వింత ఆశ పెట్టుకున్నానో తెలుసా?" కొంచెం అసహనంగానే అంది. "నీ అవసరాల కోసం సినిమాలు తీయరు. నీ అవసరాల కోసం వేషాలు యివ్వరు. అయినా జూనియర్ ఆర్టిస్ట్‌గా బ్రతకవలసిన ఖర్మేం పట్టింది ?" అప్రయత్నంగా మనసులో వున్నది కక్కేశాను.

"జూనియర్ ఆర్టిస్ట్‌గా కూడా పనికిరావని రెండు గంటల క్రితమే చెప్పేరుగా కో డైరెక్టరుగారు —యింకెలా బ్రతకను. రెండు వారాల క్రితం ఓ పుణ్యాత్ముడు రెండుపూటలు పనిచెప్పేడు. వందరూపాయలు వచ్చాయి. యింతవరకూ కాలం గడిపేను. 'తెలుగు పిక్చరు' షూటింగ్ అవుతుంది. రెండో్రోజులు వర్క్ వుంటుంది అని నాకోలీగ్స్ అనుకుంటుంటే నూరో, నూటాయాభయ్యో దొరుకుతయ్. మరో రెండువారాలు కాలం గడపేయొచ్చు అనుకున్నాను. కనీసం యాభయ్‌రూపాయలు దొరికినా బావుండేది. నా అవసరం గట్టెక్కేది. దురదృష్టవంతుడు ముదనష్టపు వెధవ !" తిట్టింది కసిగా.

"ఏవరు ?" షాక్ తిన్నాను.


"బాబు— మీకు తెలుసా? బాబు యిపుడు సిక్స్త్‌స్టాండర్డ్ చదువుతున్నాడు. నాలుగు రోజుల్నుంచి కళ్ళు తెరవకుండా జ్వరం. వేడి గంజి పడుతున్నాను. మందు వేయాలంటారు ఇరుగుపొరుగు వారంతా—ఎక్కడ్నుంచి తేను ? అత్తమ్మ చనిపోయిందని మీకు వుత్తరం రాశాను అందిందా ? అప్పటినుంచీ ఏం చేయాలో తోచక, ఏమిచేయలేక హైద్రాబాద్ వచ్చాను. మీ రంటారే 'అందం' — మీరు పొగిడి, పారాయణం చేసే 'అందం' నాపాలిట శత్రువై కూర్చుంది. నాకు పిల్లాడ్ని పెంచుకోవాలన్న ఆశ. ఈ ప్రపంచానికి నన్ను అనుభవించాలన్న ఆశ ! దేవుడిపాదాల దగ్గరే, వాడిపోవాలనుకున్న పూవు, వడిబజార్లో పడ్డాక, అది ఎండిపోతేనేం — పదిమంది వాసనచూస్తారు. పీల్చి పారేసేవారు కొందరు. రేకులు చింపి, ఆడుకునే వారు మరికొందరు. ఈ పదేళ్ళలోగా అందమయిన 'కృష్ణవేణి' ఈ రూపంలోకి మారింది. వినీవే 'బాబు'ని చదివించుకుంటున్నానన్న 'తృప్తి' ఒక్కటే నన్నింతవరకూ బ్రతికించింది. యిపుడు ముసలిదానిలా అయిపోయాను కదూ ! పిచ్చి కుక్కల్లా కాటాడి నన్ను కరుచుకుతినే మగరాయళ్ళు ఏవరూ కన్నెత్తి చూడలేదు. జీవనం గడవాలిగా ఓ సుముహూర్తాన కెమేరా ముందు నుంచున్నాను ఏక్స్ట్రావటిగా" కృష్ణవేణి కళ్ళల్లో ఏర్రటి మేఘం, కుండపోతగా కన్నీటి వర్షం.

"ఆల్‌రయిట్ — మీరు బాగున్నారు ! మీ పేరు 'వెండితెర' మీద చూస్తున్నప్పుడు నాలో కలిగే అనుభూతి మాటల్లో చెప్పలేను. త్వరలో డైరెక్షన్ చేపట్టబోతున్నట్టు తెలిసింది.అందుకోండి అడ్వాన్స్డ్ కంగ్రాట్యులేషన్స్ !" అంది చేత్తో కన్నీటిని కసిగా అద్దుకొంటూ — అదిరిపడే ఆమె ఏర్రటి ముక్కుపుటాలు ఆమె గుండె వేగాన్ని స్ఫురింపచేస్తున్నాయ్. 'కృష్ణవేణి'తో మాట్లాడాలంటే అరగంట చాలదు. అడ్రస్ అడిగాను. యిచ్చింది. "నేను వచ్చి మాట్లాడుతా మవ్వేళ్ళ." అన్నాను. అంతకంటే ఎక్కువగా మాట్లాడే తీరిక లేదు. మాట్లాడినా సంస్కారం అనిపించుకోదు. ఫిలిం ఇండస్ట్రీలో జూనియర్ ఆర్టిస్ట్స్‌లో మాట్లాడితే అదోరకం 'చిన్నమాపు'— అర్థాలు వెదుక్కుంటారు. ఆ అవకాశం యివ్వడం నాకు యిష్టంలేదు. కృష్ణవేణి తలదించుకొని నడుచుకెళ్ళిపోయింది. ఆమె 'నడక' మారలేదు. అలాగేవుంది.


నా 'పెళ్ళి'కి డేట్ ఫిక్సయింది.


'కృష్ణవేణి'తో చెప్పాలని పరుగులాంటి నడకతో వెళ్ళాను. ఇంట్లో అత్తమ్మ లేదు. 'కృష్ణ' లోపలవుంది. నేను వస్తున్నట్టు వుత్తరం రాశాను. అయినా తలుపులు బిగించి ఎందుకు పడుకున్నట్టు. కోపం ముంచుకొచ్చింది. "కృష్ణా !" తలుపుగుద్దేను. లోపల్నుంచి సమాధానంలేదు. బహుశా 'కృష్ణ'కి ఒంట్లో బాగుండకపోయి వుంటుంది. లోపల్నుంచి కృష్ణవేణి వచ్చింది. తలుపులు తీసింది. "ఏవరూ... మీరా !" ఆ మాటలు నన్ను ఉక్కిరిబిక్కిరి చేశాయి. 'పెళ్ళి' వార్త చెప్పడానికి వస్తే యిలాగేనా రిసీవ్ చేసుకోవడం ?

"ఏం కృష్ణా వంట్లో బాగోలేదా ?" కృష్ణ వంటిమీద పైటలేదు. జాకెట్‌కి బటన్లు సరిగ్గా పెట్టుకోలేదు. మొహం




సంతానము,
గర్భాశయ వ్యాధులు,
సుఖ ప్రసవము
సెక్స్ అంతరంగిక
సమస్యలు
మొలలు, చర్మవ్యాధులకు
అనుభవ చికిత్స.
పోస్టుద్వారా చికిత్సకలదు
సరోజ నర్సింగ్ హోమ్
డా. ఎస్. సరోజినీదేవి - డా. వి మధు
(సెక్సు స్పెషలిస్ట్సు)
శ్రీనివాసమహల్, గణపతిరావురోడ్, విజయవాడ-1
బ్రాంచి ఆసాటవర్స్, శేలంవారి వీధి, గుంటూరు




# నాకూ ఒక మనసుంది

జిడ్డుగా వుంది. క్రింది పెదవి చిట్లిపోయి వుంది. రక్తం గడ్డకట్టిన గురుతు స్పష్టంగా కనిపిస్తుంది.

"ఏమిటి-యిప్పుడు విందుకొచ్చినట్లు?" చిరాగ్గా అడిగింది. తల్లబిద్దలయిపోయింది. భూమి, ఆకాశం కలిసి గిర్రున తిరుగుతున్నట్లని పించింది.

"ఏమిటి కృష్ణా? పరధ్యానంగా మాట్లాడతావ్– నా ఉత్తరం చేరలేదా?" యింట్లోకి నడిచాను. కుర్చీలో కూర్చుంటుండగా షాక్ కొట్టినట్లనిపించింది. పక్కమంచంమీద 'గోపి' నా ఫ్రెండు పడుకున్నాడు. ఒంటిమీద లుంగీ కూడా లేదు. మరిక ఆ దృశ్యం చూడలేక బయటికి వచ్చేశాను.

"కృష్ణా" నువ్వు మోసం చేశావు. నాశనం చేశావ్ – నా జీవితం సర్వనాశనం చేశావ్! ఆమె గొంతు పిసికబోయాను. కృష్ణవేణి నవ్వింది గర్వంగా. మరింత పిచ్చెక్కించింది ఆ నవ్వు – "మీ ఉత్తరం అందింది. 'సమాధానం' విందుకో రాయాలనిపించలేదు. చూశారుగా నా గదిలో దృశ్యాన్ని. మీ కింతవరకూ సభ్యత, సంస్కారాలు వున్నాయని నా విశ్వాసాన్ని నా నమ్మకాన్ని వమ్ముచేయకండి!" అంది. ఆమె పెదవుల మీద గర్వం నిండిన తీయని నవ్వు చోటు చేసుకుంది – మరొక్కక్షణం అక్కడ వుండలేక పోయాను.

* * *

రాత్రి పదయింది నేను లీజర్లీగా ఫీలవ్వడానికి–

డైరెక్టరు గారు నిద్రపోతున్నారు. ప్రొడక్షను అసిస్టెంట్ భోజనం వడ్డించాడు. కళ్లల్లో కృష్ణ మెరిసింది. ఏంత అందమైన 'కృష్ణ'! 'ప్రతిమ' లాగా వుండేది 'అస్థిపంజరం'లాగా అయిపోయింది. గతపు పాశం ముందుకు లాగుతోంది. క్రిందకి దిగాను.. ఆటోలో కూర్చొని అడ్రసుచెప్పేను నా ఆలోచన కంటే వేగంగా ఆటో పరుగు తీసింది.

'విడ్రెసు' కనుక్కొనేసరికి పదకొండు దాటింది. ఆటోవాడు ఛీటింగ్ కొంత. భాగ్యనగరం, ఆంధ్ర దేశానికి ప్రతిరూపం రాజధాని అన్న మాటేగాని ఏ వొక్కడికీ తెలుగు సక్రమమంగా వచ్చిన పాపాన లేదు.

## కార్లకు పింగాణీ యింజన్లు!

జపానులో కార్ల యింజన్లను పింగాణీతో తయారు చేస్తున్నారు. ఈ పింగాణీ యింజన్లు తేలికగా వుండి ఎక్కువ వేడిని తట్టుకోగలవు. అంతేగాక యింధనాన్ని కూడా పొదుపు చేయగలవు. జపాను లోని ఎన్. జి. కె. స్పార్క్ ప్లగ్ కంపెనీ వారు దాదాపు పూర్తిగా పింగాణీతో తయారు చేసిన యింజనుకు అన్ని పరీక్షలు జరిపారు. అంతకుముందు, గత అక్టోబరులో ఇసుజు మోటారు కంపెనీవారు పింగాణీ భాగాలు గల యింజనుతో క్రొత్తరకం కారును విడుదలచేశారు. ఎన్. జి. కె వారు తయారుచేసిన యింజనులో బేరింగులు వంటి చిన్న భాగాలు తప్ప మిగిలిన ముఖ్యమైన భాగాలన్నీ పింగాణీతో నిర్మించారు.

అంతా ఉర్దూమయం వాడి భాష నా కర్థం కాదు. నా భాష వాడి కర్థం కాదు.

"కృష్ణవేణి ఇల్లు ఇదేనా?" అని అడిగేను. ఎవరో ముసలమ్మ అవునన్నట్లు తలూపింది. కృష్ణవేణి అక్కడ కనిపించ లేదు. "ఎక్కడికి వెళ్ళింది?" అనడిగాను.

"ఏమో బాబు! పిల్లవాడికి వరుసగా నాలుగు వాంతులూ, విరోచనం అయింది. ఏడున్నూ, ఏదయినా హాస్పిటల్‌కి తీసుకెడతానని తీసుకెళ్ళి పోయింది. వివరాలు చెప్పలేదు. అన్నట్లు మీ పేరు రఘు గారా బాబు, అలాగయితే ఆవిడ వచ్చినంతవరకూ కూర్చోండి బాబూ" అంది ముసలమ్మ

"తరమా ఏ హాస్పిటలు కెడుతుంది?" అడిగాను.

"కార్పోరేషన్ – హాస్పిటల్లోకి తీసుకెడ ద్దండీ ... ఐనా చేతిలో పైసలుంటే మన కిష్టం వున్న హాస్పత్రికి తీసుకెళ్ళొచ్చు. కూర్చోండి బాబూ! నిలబడే వుండిపోయారు!" మొక్కాలిపీట అందించింది. కూర్చున్నాను. నేను సెటిలవ్వడం చూసి ఆమె కూర్చుంది బయట. కునికిపాట్లు తీస్తోంది. అనుకోకుండా కృష్ణవేణినిగురించి సమాచారం సేకరించాలన్న తలంపు పుట్టింది. ఆమె పెట్టెకి 'తాళం' వెయలేదు. అవును మరి పేదవాళ్ళ పెట్టెలకు తాళం వేయవల

పిన అవసరం ఏం వుంటుంది? బట్టలు తిరగేశాను అన్నీ చిరుగులున్న బట్టలు, ఒక్కటయినా మంచి జత లేదు. పిల్లాడి బట్టలు మా తం రెండు జతలు మంచివి వున్నై. పెట్టె అడుగున చాలా కాగితాలు వున్నై, ఆ పేపర్లన్నీ తీశాను. ఓ వుత్తరం చూడగానే గతుక్కుమన్నాను. నాన్నగారి హాండ్ రైటింగ్ అది ఆయనకి ఎప్పుడూ ఎర్ర యింకుతో రాసే అలవాటుంది. గబగబా లెటరు బయటికి తీసి చదివేను.

కుమారి కృష్ణవేణికి,

నీతో మాటాడిన విషయాలు నీకూ నాకూ తప్ప మూడో చెవిన పడకూడదు నీ ప్రాణానికే ముప్పు. నా కొడుక్కి వేరే సంబంధం ఖాయం చేశాను. పేదవాళ్ళు హద్దుల్లో వుండాలి. అందని అంతస్తులకి నిచ్చెనలు వేయడం, పాతాళానికి మెట్లు తవ్వుకోవడమే అవుతుంది బాగా ఆలోచించు — రేపు ఆదివారం మా అబ్బాయిని నీ దగ్గరకు పంపిస్తున్నాను. నువ్వు ఏం చేస్తావో నా కనవసరం. మా అబ్బాయి నిన్ను అసహ్యించుకోవాలి ఈ 'పెళ్ళి' వద్దని తనే స్వయంగా నాతో చెప్పాలి. అలా చెప్పకపోతే నీ శవం, మా వాడి శవం గోదావర్లో కలిపేసి తిరిగి వస్తాను. విశాఖపట్నం. గుర్తుంచుకో! మరో ముఖ్యమయిన విషయం— మా వాడితో తిరిగి నందువలనే, నీకు నెల తప్పిందని నాతో చెప్పావు. నువ్వు బరితెగించి తిరిగేక, వచ్చిన ఫలితం మా వాడికి అంటగడితే, ఏం జరుగుతుందో తెల్సా! ప్రొాతల్ కేసలో యిరికించి, జైల్లో పెట్టిస్తాను. నేను పగ పట్టానంటే 'నాగుపాము' లాంటి వాడ్ని."

9 9-1971,
విశాఖపట్నం.

పగ తీర్చుకుంటాను,
వుంటాను,
నాగభూషణం.

వుత్తరం మరోసారి చదివేను. ఎన్నిసార్లు చదివేనో నాకే గుర్తు లేదు. అక్షరం, అక్షరం గుచ్చిగుచ్చి మరీ చదవసాగాను నా కళ్ళల్లో మసక మసకగా అక్షరాలు కరిగిపోతున్నాయి. కృష్ణవేణి ఫోటో వెక్కిరిస్తున్నట్టని పించింది. కృష్ణవేణికి అన్యాయం జరిగింది. నేనే చేశాను. కృష్ణవేణి, బలవంతంగా నాటకం ఆడింది నన్ను రెచ్చగొట్టింది. తన పండు జీవితం చేతులారా నాశనం చేసుకుంది. తన దగ్గర పెరుగుతున్న బిడ్డ — మరిక ఆలోచించలేకపోయాను. గోడకేసి తలబాదుకుంటే కొంచెం హాయిగా వుంది. ఉరిపోసుకుంటే శాశ్వతంగా 'ప్రశాంతత'వస్తుందేమో! నేను చేసిన పాపానికి అంతకంటే నిష్కృతి లేదు పిచ్చెక్కినట్టయ్యింది.

కృష్ణవేణి రిక్షాలో వచ్చింది. రిక్షాలోంచి ఎవరో అబ్బాయి. బహుశా తన దగ్గర పెరుగుతున్న బాబు. అంటే 'నాబాబు' నిద్రపోయాడా? ఎందుకలా అయిపోయాడు? ఒంటిమీద స్మృహలేదా?

"కృష్ణా! ఏమయ్యింది?" అని అడిగాను పట్టి కుదుపుతూ. 'కృష్ణ' కళ్ళల్లో కృష్ణా నది పొంగిపొర్లింది.

"ఏవండీ... బాబు... బాబు. బాబుని మీకే ఒప్పగించేస్తున్నాను. వాడిని బతికించుకోవాలని నా కొనఊపిరి వున్నంత వరకూ ప్రయత్నం చేశాను వాడికి మందులు వేయనందువలనే పోయాడు. మీరే చూశారుగా వాడికి మందులు వేయటం కోసం నేనెంత ఆరాటపడానో... ఏవండీ... నేను మీకు పెళ్ళయ్యేంతవరకూ ఏ తప్పు చేయలేదండీ... చేసిన 'ఆ తప్పు' ఎందుకు చేశానో మీకు తెలీదు — బాబు మీ బాబు! మీ 'రక్తం' వాడిలో వుంది. మీలాగే వాడికీ పౌరుషం ఎక్కువ. నాలుగురోజులు భోజనం లేకపోయినా "అమ్మ అన్నం పెట్టవే" అనేవాడు కాడు. వాడంత అభిమానం ఈ ప్రపంచంలో మరింకెవ్వరికీ వుండదండీ ... క్లాసులో ఫస్ట్ రఘు, ఆటల్లో ఫస్ట్ రఘు, పాటల్లో ఫస్ట్ రఘు, నాకంటే ఫస్ట్, రఘు ప్రాణం పోగొట్టుకోవాలనుకున్నాడు. నేను వాడితల్లి ని. వాడికంటే ముందే చావాలని ఏం డిన్ తాగాను. మొండి ప్రాణం యింకా పోలేదు. బహుశా మిమ్మల్ని చూడాలని, మీ బాబుని మీకు ఒప్పగించాలని ఏమో — యిదిగో మీ బాబు — మీ జీవితంలో నాకు చోటివ్వక పోయినా ఈ పాదాలదగ్గర నాక్కాసింత చోటు యివ్వరూ? ఎన్నోరోజులుండను. కొన్నిక్షణాలు!..." కాళ్ళ మీద పడిపోయింది. రెప్పార్చకుండా నా కళ్ళలోకి చూస్తూ వుండి పోయింది. ముసలమ్మ వచ్చింది. అమ్మ... కృష్ణమ్మా! కృష్ణమ్మ! ఏమిటమ్మ పలకవు. బాబూ! రఘూ! ఏమయ్యిందిరా! నాయనా మిరెవరోగాని ఏమయ్యింది. బాబూ! తల్లికి పిల్లాడికీ ఏమయ్యిందీ? కృష్ణవేణి ఒళ్ళు తడిమింది, బాబుని అపాదమస్తకం స్పర్శించింది. అంతే! ఘొల్లుమంది గుండెపగిలేలాగ —

నాకంటే దిక్కుమాలిన ఆ ముసలమ్మ నయం — ఎంతో అదృష్టవంతురాలు. గుండె పగిలేలా ఏడుస్తుంది. నేను ఏంచెయ్యాలి? నా గుండెమంట ఎలా చల్లార్చుకోవాలి? అసలు నేనేం కావాలి?... నాకూ ఒక మనసుంది. ఆ'మనసు'నెలా సమాధానపరచుకోవాలి?

